ప్రజాశక్తి
ఆదివారం 25, డిసెంబర్ 2022
5
శ్రీ సత్యసాయి



2983 రేషన్ కార్డులు మంజూరు

పుట్టపర్తి అర్బన్ : సత్య సాయి జిల్లాలో అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరైనట్లు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వంశీకృష్ణారెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం మాట్లాడుతూ జిల్లాలో 2983 కొత్త కార్డులు మంజూరు అయ్యాయన్నారు. ఇందులో కొత్త రేషన్ కార్డులు, కుటుంబ విభజన కార్డులు ఉన్నాయన్నారు. ఆదివారం సాయంత్రం లోపు వీఆర్వో లేదా వాలెంటీర్లను సంప్రదించి తీసుకోవాలన్నారు. అలా తీసుకున్న వారికి వచ్చే నెల జనవరికి సంబంధించిన నిత్యవసర వస్తువులు అందజేస్తామన్నారు. అలాగే జిల్లాలోని చౌక ధాన్యపు డిపో డీలర్లు అందరూ జనవరి నెల కోటాకు 26వ తేదీ లోపు డీడీలు స్టాక్ పాయింట్ అధికారులకు అందజేయాలన్నారు. బియ్యం, కందిపప్పు, చక్కెర సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 29 లోపు నిత్యవసర వస్తువులు డిపోలకు చేరాలన్నారు. ప్రతి కార్డుదారునికి బియ్యం, ఒక కేజీ కందిపప్పు, అర్ధకిటో చక్కెర పంపిణీ చేయాలన్నారు. డీలర్లు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సాంకేతికతను అందిపుచ్చుకోగలిగితే వినియోగదారులు ఉన్నచోటునుంచే తమ హక్కులు సాధించుకోగలరలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ అన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన 12 శాఖల పరిధిలోని సమస్యలపై ఫిర్యాదులు చేసే అవకాశం కల్పించే 'ఆరోగ్య అనంతపురము' యాప్‌ను జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ శనివారం లాంచ్ చేశారు. స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో జాతీయ వినియోగ దారుల దినోత్సవం సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు కాపాడేందుకు అవసరమైన వ్యవస్థలను ఏర్పాటు చేయడం, ఇప్పటికే ఉన్న వ్యవస్థలను పతిష్టపరచడం నిరంతర ప్రక్రియలా కొనసాగుతుందన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకోగలిగితే వినియోగదారులు ఉన్నచోటునుంచే తమ హక్కులు సాధించుకోగలరన్నారు. వినియోగ దారుల ఉద్యమం కేవలం ప్రయివేటు సంస్థల నుంచి కొనుగోలు చేసే వస్తు సేవలకు మాత్రమే పరిమితం కాకూడదన్నారు. ప్రభుత్వాలు పౌరులకు అందించే సేవలలో సైతం నాణ్యత పెరిగేందుకు దోహదం చేసిన మహోన్నత ఉద్యమం అన్నారు. జిల్లా పౌరుల హక్కుల కోసం జిల్లా అధికార యంత్రాంగం 'ఆరోగ్య అనంతపురము' యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. అనంతరం జిల్లాలో వినియోగదారుల హక్కులపై నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలకు జాయింట్ కలెక్టర్ ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఒ శోభారాణి, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ స్వామి, ఫుడ్ కంట్రోలర్ కల్యాణ్ చక్రవర్తి, వినియోగదారుల కమిషన్ సభ్యులు గోపీనాథ్, సివిప్ సప్లైస్ డిఎం నీలమయ్య, ఇంటర్మీడియట్ విద్య డివిఇఒ వెంకటరమణ నాయక్, ఎపిఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుమంత్, డీసీఐసీ ప్రెసిడెంట్ రవీంద్రనాథ్ రెడ్డి, వినియోగదారుల పరిరక్షణ సమితి రీజినల్ మెంబర్ నబీరసూల్, జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య ఉపాధ్యక్షులు చల్లా కిశోర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

కెజిబివిలో ఏం జరుగుతోంది..?

శింగనమల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థినులకు నెల రోజుల్లో రెండు సార్లు ఫుడ్ పాయిజన్ జరగడంతో అసలు అక్కడ ఏం జరుగుతోందన్న ప్రశ్న తలెత్తుతోంది. కెజిబివిలో సిబ్బంది మధ్య ఆధిపత్య పోరు వల్లే సంఘటనలు చోటుచేసు కుంటున్నాయన్న వాదనలూ వినిపిస్తున్నాయి. దిగువ స్థాయి సిబ్బంది గొడవపడే దృష్యాలు ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ కావడం దీనికి బలంచేకూరుస్తోంది. కెజివిలో సమగ్ర శిక్ష అధికారుల పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందన్న విమర్శలూ వినిపిస్తున్నాయి. దీంతో తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు.

శింగనమల కస్తూర్బా పాఠశాలలో నెలలో రెండు సార్లు ఫుడ్ పాయిజన్
బల్లి పడిందా..వేశారా..?
సిబ్బంది మధ్య ఆధిపత్య పోరు
భయాందోళనలో తల్లిదండ్రులు

ప్రజాశక్తి-శింగనమల

శింగనమల కెజిబివి జూనియర్ కళాశాలలో 253 మంది విద్యార్థినులు విద్యను అభ్యసిస్తున్నారు. నెల రోజుల్లో రెండు సార్లు ఫుడ్ పాయిజన్ జరగడంపై సర్వత్రా చర్చ నడుస్తోంది. ఈనెల 2వ తేది ఫుడ్ పాయిజన్ కావడంతో 82 మంది విద్యార్థులు ఆస్పత్రిపాలయ్యారు. శుక్రవారం రెండో సారి ఫుడ్ పాయిజన్ వల్ల దాదాపు 40 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం విధితమే. వారిని స్థానికంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. ప్రాతమిక చికిత్సల అనంతరం మెరుగైన వైద్యం కోసం వారిని అనంతపురం సర్వజన ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారు ఆస్పత్రిలోనే వైద్య చికిత్సలు పొందుతున్నారు. దీనిపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. వంటల్లో బల్లి పడిన ఆహారం తినడం వల్లే విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని కొందరు.. లేదు కొందరు సిబ్బందే బల్లి వేశారని మరికొందరు అంటున్నారు.

సిబ్బంది ఆధిపత్య పోరు..

శింగనమల కస్తూర్బా పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది మధ్య ఆధిపత్య పోరు నడుస్తున్నట్లు తెలుస్తోంది. కిందిస్థాయి సిబ్బంది తరచూ వాగ్వాదం, గొడవలకు దిగుతున్నారు. వారు గొడవపడే దృష్యాలు కూడా ఇటీవల సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సిబ్బంది మధ్య తగాదాల వల్లే ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కస్తూర్బా పాఠశాలలో సిబ్బంది మధ్య విభేదాలు వల్ల విద్యార్థుల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుండడంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఇంకా అధికారులు కళ్లు తెరవకపోవడంపై ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

విద్యార్థి సంఘాలపై ఎమ్మెల్యే దురుసు ప్రవర్తన

శింగనమల కెజిబిలో జరిగిన ఫుడ్ పాయిజన్‌పై వివరణ అడిగిన విద్యార్థి సంఘం నాయకుల పట్ల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి దురుసుగా ప్రవర్తించారు. ఆమె తీరును వ్యతిరేకిస్తూ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం అర్ధరాత్రి అంబేద్కర్ విగ్రహం ఎదుట విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. తక్షణమే విద్యార్థి సంఘాల నాయకులకు ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో శనివారం నుంచి దశలవారీగా ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.



శింగనమలలోని కెజిబివి జూనియర్ కళాశాల

విద్యార్థి సంఘాల ఆందోళన



ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

అనంతపురం కలెక్టరేట్ : విద్యార్థి సంఘాల నాయకులను తాగుబోతులంటూ అవమాన పరచిన శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వైఖరిని నిరసిస్తూ శనివారం విద్యార్థి సంఘాల నాయకులు అనంతపురం నగరంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యచంద్ర యాదవ్, జిల్లా కార్యదర్శి పరమేష్, ఆంధ్రప్రదేశ్ పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చిన్న ఆంజనేయులు, ఐఎస్‌బి జిల్లా కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వీ, బీసీ, ఎస్టీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి బిసి సురేష్, వివఎస్ఐవి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ తదితరులు హాజరై ఆందోళన నిర్వహించారు. రెండవ పట్టణ పోలీసులు విద్యార్థి సంఘాల నాయకులను బలవంతంగా అరెస్టుచేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. అంతకుముందు నాయకులు మాట్లాడుతూ ఫుడ్ పాయిజన్‌తో అనారోగ్యానికి గురైన విద్యార్థినులకు మెరుగైన వైద్య చికిత్స అందించి ప్రాణాలు కాపాడాలని ఆసుపత్రికి వెళ్లిన విద్యార్థి సంఘాల నాయకులపై శింగనమల ఎమ్మెల్యే సమాధానం చెప్పలేక ఇలాంటి అవమానకరమైన వాఖ్యలు చేశారని మండిపడ్డారు. వరుసగా కెజిబివి పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరగడంపై వివరణ అడిగితే పోలీసులను అడ్డం పెట్టుకుని అవమానించడం సరికాదన్నారు. తక్షణమే ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలన్నారు. విద్యార్థులకు న్యాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. పాఠశాల సిబ్బందిపై చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.

సిబ్బందిని సస్పెండ్ చేయాలి

శింగనమల కెజిబివి పాఠశాలలో విద్యార్థినుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న సిబ్బందిని తక్షణమే సస్పెండ్ చేయాలని పిడిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్, ఐసా జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఆలాం, వివఎస్ఐవి రాష్ట్ర అధ్యక్షులు టిపి.రామన్న డిమాండ్ చేశారు. శనివారం టవర్‌క్లాక్ సమీపంలోని గాంధీ విగ్రహం వద్ద కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. విద్యార్థినులు విషాహారం తిని ప్రాణాపాయ స్థితిలో ఉన్నారన్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతోనే విద్యార్థులు అనారోగ్యానికి గురికావాల్సి వస్తోందన్నారు. తక్షణమే సిబ్బందిని తొలగించాలన్నారు. విద్యార్థి సంఘాల నాయకులను తాగుబోతులంటూ విమర్శించిన ఎమ్మెల్యే పద్మావతి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్ఐవి నగర అధ్యక్షులు బండారు శంకర్, ఐటిఐ కళాశాల వడ్డే శివకుమార్, ఐసా కమిటీ సభ్యులు రామాంజి, వివఎస్ఐవి కమిటీ సభ్యులు విజయేంద్ర వర్మ, మోహన్, అనిల్ పాల్గొన్నారు.



కళ్లకు గంతలుకట్టుకుని నిరసన



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ బసంత్‌కుమార్

ఇళ్ల నిర్మాణాలు ఎప్పుడు పూర్తిచేస్తారు..?

అధికారులపై కలెక్టర్ బసంత్ కుమార్ ఆగ్రహం

ప్రజాశక్తి-కొత్తచెరువు

జగనన్న కాలనీల్లో ఇళ్ల పట్టాలు ఇచ్చి రెండు సంవత్సరాలు అయినా ఎందుకు పురోగతి సాధించలేదని, ఇళ్ల నిర్మాణాలు ఎప్పుడు పూర్తి చేస్తారని కలెక్టర్ బసంత్ కుమార్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం కొత్తచెరువు సమీపంలోని 392 సర్వే నెంబరులోని జగనన్న కాలనీలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనులను కలెక్టరు పరిశీలించారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెండేళ్ల క్రితం మండల వ్యాప్తంగా సొంత స్థలాలు ఉన్నవారితో పాటు జగనన్న కాలనీల్లో 1665 ఇళ్లు మంజూరు చేశారు. ఇందులో 258 ఇళ్లు మాత్రమే పూర్తిచేశారు. మిగిలిన ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణం జరుగుతోంది. ఈ నిర్మాణ పనులను ఎప్పుడు పూర్తి చేస్తార కలెక్టర్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలాల వారీగా హౌసింగ్ నిర్మాణాలపై హౌసింగ్ అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. పనితీరు సరిగాలేని కోడపగాని పల్లె గ్రామ ఇంజినీరింగ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. 392 సర్వే నెంబరులో 191 ఇళ్లకు గాను ఎనిమిది ఇళ్లు మాత్రమే పూర్తి చేశారని, మిగిలిన వాటిని ఎప్పుడు పూర్తి చేస్తారని అధికారులను ప్రశ్నించారు. లబ్ధిదారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఇళ్ల నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించాలని సూచించారు. నిర్మాణాలు చేపట్టని వారి ఇళ్ల పట్టాలను రద్దుచేస్తామని హెచ్చరించారు. జగనన్న కాలనీల్లో విద్యుత్తు, తాగునీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ చంద్రమౌళిరెడ్డి, డీఈ నాగరాజు, ఎంపీడీవో సిద్ధారెడ్డి, డిప్యూటీ తహశీల్దారు వెంకటరెడ్డి, హౌసింగ్ ఏఈ రమణారెడ్డి, విద్యుత్ ఏఈ వెంకటేష్ నాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ ఓబులేసు, వీఆర్వో శ్రీనివాసులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు బ్లూ మూన్ కళాశాల విద్యార్థిని

ప్రజాశక్తి - కదిరి టౌన్

బ్లూ మూన్ ఇంటర్నేషనల్ కళాశాలకు చెందిన విద్యార్థిని మానస రాష్ట్రస్థాయి రోప్ స్కేపింగ్ క్రీడలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ శివశంకర్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించిన క్రీడా పోటీల్లో మానస ప్రతిభను కనపర్చినట్లు చెప్పారు. తమ పాఠశాలలో విద్యతో పాటు క్రీడలు కూడా ప్రోత్సహిస్తున్నామని ప్రధాన ఉపాధ్యాయుడు మాధవరెడ్డి తెలిపారు. మానస జనవరినెలలో ఒంగోలులో నిర్వహించే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటుందని వారు తెలిపారు.



విద్యార్థిని అభినందిస్తున్న పాఠశాల ప్రతినిధులు



ప్రజాశక్తి 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, తదితరులు

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి కదిరి టౌన్

2023 సంవత్సరం ప్రజాశక్తి నూతన క్యాలెండర్‌ను కదిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ శనివారం ఆవిష్కరించారు. ఈ మేరకు కందికుంట తన నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి అక్షరం ప్రజల పక్షంగా నిలచిన ప్రజాశక్తి దినపత్రిక చేస్తున్న కృషిని అభినందించారు.కార్మిక కర్షక పక్షాన నిలుస్తున్న ప్రజాశక్తి దినపత్రిక 2023 నూతన క్యాలెండర్ తీసుకురావడం అభినందనీయమన్నారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళుతూ సమస్యల పరిష్కారానికి తన వంతు పాత్ర పోషిస్తున్న ప్రజాశక్తి దిన పత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రెడ్డిబాషా, వడ్డే బాబు, ఇమ్రాన్, షాన్వాజ్, నాయకులతో పాటు ప్రజాశక్తి విలేకరి హరి తదితరులు పాల్గొన్నారు,

సమస్యల పరిష్కారమే ధ్యేయం

ప్రజాశక్తి - తలుపుల

ప్రజాసమస్యల పరిష్కారమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్ధారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని సచివాలయం 3 బురుజుపల్లి, మాడిక వాండ్లపల్లి, గాంధీ బజార్, కోట గ్రామాలలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు మహిళలు ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మహమ్మద్ రఫీ నాయక్, నాయకులు కులశేఖర్ రెడ్డి, ఓబులేశ్వరమ్మ, పురుషోత్తం రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు టోపీ రమణ, మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ డీకే బాబు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే

పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - బుక్కపట్నం

ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని హౌసింగ్ పీడీ చంద్రమౌళి తెలిపారు. శనివారం మండల పరిధిలోని బుచ్చయ్య గారి పల్లి జగనన్నకాలనీలో గృహనిర్మాణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాల్లో భాగంగా ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వము అర్హులైన ప్రతి ఒక్కరికి జగనన్న ఇళ్ల ద్వారా ఇంటి నిర్మాణాలను చేపట్టిందని వాటిని త్వరగా పూర్తి చేసేందుకు అధికారులు సమీక్ష సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ రూప , జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి , చైర్మన్ రమణారెడ్డి , హౌసింగ్ డిఇ నాగరాజు, తహాశీల్దార్ నటరాజ్ , శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎపి సమాచార శాఖ కమిషనర్ కదిరికి రాక

కదిరి టౌన్ : ఎపి సమాచార శాఖ కమిషనర్ చెన్నారెడ్డి ఆదివారం కదిరికి రానున్నారు. పట్టణంలోని శ్రీమద్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనార్థం ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషనర్ చెన్నారెడ్డి ఆదివారం కదిరికి రానున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ పట్టెం గురుప్రసాద్ ఆలయ కమిటీ చైర్మన్ గోపాలకృష్ణ తెలిపారు. ఈ మేరకు వారు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

జగనన్న శాశ్వత భూ హక్కుపై గ్రామసభ

సోమందేపల్లి : మండల పరిధిలోని గుడిపల్లిలోనిరైతు భరోసా కేంద్రంలో శనివారం జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష కార్యక్రమంపై గ్రామసభను నిర్వహించారు. సర్పంచి గిరిజమ్మ నాగరాజు రావ్, ఎంపీపీ గంగమ్మ వెంకటరత్నం, డిప్యూటీ తహశీల్దార్ శ్రీకాంత్, సర్వేయర్ కరుణాకర్, పంచాయతీ కార్యదర్శి నాగార్జున రెడ్డి తదితరులు ఈ గ్రామసభలో పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వే ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఈ-క్రాప్ నమోదు తప్పనిసరి

నల్లచెరువు : మండల పరిధిలోని అల్లుగుండు గ్రామంలో శనివారం నిర్వహించిన ఈ.పంట నమోదు కార్యక్రమాన్నిమండ ల వ్యవసాయాధికారి భారతి పరిశీలించారు. రబిలో పంట సాగు చేసిన రైతులు ఈ పంట నమోదును తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిఎ నవీన్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు

హిందూపురం : పాఠశాలల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తీసుకోచ్చిన నాడు-నేడు పథకంతో పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ పేర్కొన్నారు. శనివారం 28వ వార్డు కోట ఏరియాలోని పొట్టి శ్రీరాములు మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడు కింద రూ.16 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, కౌన్సిలర్ మల్లిఖార్జున, ఎఇ నాగేంద్ర, ప్రధానోపాధ్యాయులు సూర్యనార్యాయణ, ఉపాధ్యాయులు జనార్ధన్, పాండురంగ, అనూరాధ, సరస్వతి, వైసిపి నాయకులు రఘురాం, శివ, పాఠశాల కమిటి చైర్మెన్‌తో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బెస్తల అభివృద్ధికి కృషి

పుట్టపర్తి అర్బన్ : బెస్తల అభివృద్ధికి చేయూతను అందించాలని బెస్త సంఘం రాష్ట్ర అధ్యక్షులు అశ్వర్థ నారాయణ పిలుపునిచ్చారు. సత్యసాయి జిల్లా బెస్త సేవా సంఘం సమావేశం శనివారం పట్టణంలో నిర్వహించారు. ఈసమావేశంలో పాల్గొన్న అశ్వర్థనారాయణ మాట్లాడుతూ బెస్తలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అందరూ ఐక్యంగా ఉండి అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా బెస్త బయన్న, లక్ష్మీనారాయణ, డాక్టర్ భాస్కర్, గౌరవ సలహాదారులుగా బెస్త చలపతి, సుధా రాజేష్, జిల్లా అధ్యక్షులుగా జ్యోతి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా సుధా నాగార్జున, కోశాధికారిగా కృష్ణమూర్తి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జ్యోతి ప్రసాద్‌ను ఎన్నుకున్నారు. బెస్తల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ఎన్నికైన కార్యవర్గ సభ్యులు తెలిపారు. అనంతరం వారు సత్యసాయి మేనేజింగ్ ఆర్ జె రత్నాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.



ఎన్నికైన బెస్తసంఘం నాయకులు

సామాజిక తనిఖీ ప్రజావేదిక

కదిరి టౌన్ : 14, 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద శనివారం నిర్వహించారు. ఎంపిపి అమర్నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ద్వామా పీడీ రామాంజినేయులు హాజరయ్యారు. సామాజిక తనిఖీలో బయపడ్డ అక్రమాలకు సంబందించి మొత్తాన్ని రికవరీ చేయిస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో క్లస్టర్ ఎపిడి లక్ష్మీనారాయణ, ఎంపీడీవో సుధామణి, ఎవిఓ ఇన్‌ఛార్జి ఎంపిఓ శ్రీధర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ధర్మవరం క్రీడాకారుడు

ధర్మవరం టౌన్ : జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ధర్మవరానికి చెందిన క్రీడాకారుడు సంజయ్‌కుమార్‌రెడ్డి ఎంపికైనట్లు ధర్మాంబ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఆత్మీయట్రస్టు మేనేజర్ శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. గతనెలలో సంజయ కుమార్ యూనివర్సిటీ పోటీలలో అనంతపురంలోని, ఎస్ఎస్‌బిఎన్ కళాశాల జట్టుకు నాయకత్వం వహించి జట్టు విజయానికి కారకుడయ్యారన్నారు. దీంతో సంజయ్‌కుమార్ జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్టు వారు చెప్పారు. ఈ క్రీడాకారుడు ఈనెల 27న తమిళనాడు రాష్ట్రం చెంగల్పట్టు జిల్లాలో జరిగే జాతీయ స్థాయి సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ బాస్కెట్‌బాల్ పోటీల్లో పాల్గొంటారన్నారు. దీంతో క్రీడాకారుడిని శనివారం శెట్టిపి జయచంద్రారెడ్డితో పాటు అసోసియేషన్ అధ్యక్షులు మదాపురం రామిరెడ్డి, కార్యదర్శి వాయల్పాడు హిదయతుల్లా తదితరులు అభినందించారు.


క్రీడాకారుడిని అభినందిస్తున్న ప్రతినిధులు

అధికార పార్టీలో అలజడి

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

వైసిపి అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు గడుస్తోంది. ప్రారంభంలో అంతటా సవ్యంగా సాగినట్టు కనిపించిన ఆ పార్టీలో ఇప్పుడు అలజడి మొదలైంది. అసంతృప్త స్వరాలు పెరుగుతుండటం ఆ పార్టీలో గుబులు రేగుతోంది. మొన్నటి వరకు వైసిపి చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు తిరుగులేదని చెబుతూ వచ్చిన ఆ పార్టీ నేతలే ఇప్పుడు పెదవి విరుస్తున్నారు. మూడున్నరేళ్లలో చేపట్టిన అభివృద్ధి నామమాత్రంగానే ఉందన్న అసంతృప్తి ఆ పార్టీ నేతల నుంచే వ్యక్తమవుతోంది. ఇవి నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశాల్లో స్పష్టంగా కనిపించాయి. అంతక మునుపు అనంతపురం జిల్లాలో సమీక్షలు నిర్వహించిన రాయలసీమ వైసిపి కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, గత వారంలో సత్యసాయి జిల్లాలో పూర్తి చేశారు. ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గం మినహా తక్కిన అన్ని చోట్ల అసంతృప్తుల స్వరాలు బాహటంగానే వినిపించాయి. అధికార వైసిపిలో మంచి పలుకుబడివున్న అగ్రనేతల్లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఒకరు. ఆయనంటే దిగువ స్థాయి నేతల్లోనూ భయముంది. అటువంటి ఆయన నియోజకవర్గ స్థాయి సమీక్షలు నిర్వహిస్తే అంతా క్రమశిక్షణతో నడుస్తుందని భావించారు. కాని ఆయన ఎదుటే సత్యసాయి జిల్లాలో పెద్దఎత్తున ఘర్షణ చోటు చేసుకున్నాయి. ఈ నేతలు మాకొద్దంటూ మడకశిర, పెనుకొండ, కదిరి, పుట్టపర్తి తదితర చోట్ల కార్యకర్తలు మండిపడటం బాహాబాహీకి దిగడం లాంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. మరో ఏడాదిలో ఎన్నికలు ముంచుకొస్తున్న సమయంలో పార్టీ అంతర్గత విభేదాలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఏ రకంగా చక్కదిద్దుతారన్నది చూడాల్సుంది. ఒకవైపు ఎన్నికలకు సమయత్తమయ్యే పనుల్లో నాయకులు నిమగ్నమయ్యారన్నది స్పష్టమవుతోంది. అధికారపార్టీ ఇప్పటికే నియోజకవర్గ స్థాయి సమావేశాలతోపాటు, గెలుపు గుర్రాల కోసం అన్వేషణ మొదలుపెట్టిందన్న ప్రచారం రాజకీయవర్గాల్లో సాగుతోంది. ఇక ప్రతిపక్ష టిడిపి కూడా అదే స్థాయిలో దూకుడును పెంచుతోంది. ఇదేం ఖర్మ పేరుతో ప్రచార కార్యక్రమాలను చేపడుతోంది. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే పనులు చేస్తోంది. ఇక వామపక్షాలు సిపిఎం, సిపిఐ రైతాంగ సమస్యలపై దృష్టి సారించాయి. ఈ ఏడాది పడిన అధిక వర్షాలకు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలని కోరుతూ నిరసనలు చేపడుతున్నారు. ఈ వారంలో జిల్లాలో జరిగిన మరో ప్రధానమైన అంశం ఎపి మున్సిపల్ వర్కర్సు అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహాసభలు. అనంతపురంలో జరిగిన ఈ మహాసభల్లో మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన మాటను ఏ రకంగా తప్పిందన్న అంశాలపై చర్చించారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు నర్సింగరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రెండు రోజుల మహాసభలో అనేక అంశాలపై తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఇక ఐద్వా, ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన బహుజన సాంస్కృతికఉత్సవాలు నాలుగు రోజులపాటు జరిగాయి. ఇవి అందరినీ ఎంతో ఆలోచింపజేసే విధంగానూ, ఉత్తేజపూరితంగానూ సాగాయి. అంబేద్కర్, జ్యోతిరావుపూలే, వేమన, కందుకూరి విరేశలింగం నలుగురు మహనీయు జీవిత చరిత్రను నాటక రూపంలో చేపట్టిన ప్రదర్శనలను ఆకట్టుకున్నాయి.



ఘనంగా క్రిస్మస్ వేడుకలు





ముదిగుబ్బ, ధర్మవరంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు

గోరంట్ల : పట్టణంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఇర్షాద్ క్రిస్మస్ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జులు అనిత. సునియబాను, గంగాధర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : పట్టణ సమీపంలోని కాకతీయ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు శాంతాక్లాజ్ వేషధారణలో పలువురిని అలరింపచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శెట్టిపి నిర్మలాజయచంద్రారెడ్డి, డైరెక్టర్లు శెట్టిపి సూర్యప్రకాశ్ రెడ్డి, పద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా జీవనజ్యోతి పాఠశాలలో వన్‌టౌన్ సిఐ సుబ్రమణ్యం, హెచ్ఎం జాన్సియా, విద్యార్థులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

ముదిగుబ్బ : స్థానిక పివిఎస్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పివిఎస్ పాఠశాల చైర్మన్ పివిఎస్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హిందూపురం : పాంచజన్య పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాంచజన్య పాఠశాల సెక్రటరీ నందకుమాంకాధ్వర్యంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎఓ భాస్కర్, హెచ్ఎం గాయిత్రి, ఎహెచ్ఎంలు విజయేంద్ర, శశికళ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైసిపి హయాంలో రైతులకు అన్యాయం

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

వైసీపీ మూడున్నర ఏళ్ల పాలనలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని జనసేనపార్టీ రాష్ట్రప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి విమర్శించారు. ఈమేరకు ఆయన శనివారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పంటలు సాగుచేసి తీవ్రంగా నష్టపోయిన రైతులకు రాష్ట్రప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం ఇవ్వలేని పరిస్థితిలో ఉందన్నారు. వైసిపి విధానాలతో రైతులు తీవ్రంగా నష్టపోయి రైతు కూలీలుగా మారారని అన్నారు. పేరుకు రైతు ప్రభుత్వమని చెప్పుకుంటున్న వైసిపి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని ఆరోపించారు. ఈనేపథ్యంలో రైతులంతా చైతన్యం కావాల్సిన అవసరం ఉందన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న 'చిలకం'

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-హిందూపురం

పురపాలక సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ హెచ్చరించారు. ఈ మేరకు ఆమె శనివారం మున్సిపల్ కార్యాలయంలో అన్ని విభాగాలను పరిశీలించి, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతు అధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు. ప్రజలు వారి సమస్యలపై ఫిర్యాదులు చేస్తే వాటిని సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. విధుల్లో ఎవరైన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.


హాజరు పట్టికను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ ఇంద్రజ

విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి-హిందూపురం

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణిస్తే గుర్తింపు వస్తుందని మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని సప్తగిరి కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు స్వాగతం తెలుపుతూ ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ శివశంకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, టూటౌన్ సిఐ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలను సాధించి కళాశాలకు పేరు ప్రఖ్యాతలను రెట్టింపు చేయాలన్నారు. విద్యార్థులు ప్రత్యేక నైపుణ్యాలను అలవాటు చేసుకోవాలన్నారు. కళాశాల ఎంబిఎ ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణరెడ్డి, పాలన అధికారి గంగిరెడ్డి విద్యార్థులకు పలుసూచనలు చేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ఆధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


ముున్సిపల్ వైస్ ఛైర్మన్ బలరామిరెడ్డికి సన్మానిస్తున్న అధ్యాపకులు

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

కొత్తచెరువు : మండల పరిధిలోని లోచర్ల సమీపంలోనే హంద్రీనీవా కాలువలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. మృతదేహం కంపచెట్లలో ఇరుక్కుని దుర్వాసన రావటంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమందించారు. దీంతో ఎస్ఐ లింగన్న సంఘటనాస్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

షేక్ ఇబ్రహీం హత్య దుర్మార్గం

మడకశిర : పల్నాడులో అధికార పార్టీ నాయకుల అరాచకానికి తెలుగుదేశం పార్టీ కార్యకర్త షేక్ ఇబ్రహీం బలి అయ్యాడని ఈ హత్య దుర్మార్గమైన చర్య అని తెలుగుదేశం పార్టీ సత్యసాయి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు భక్తర్ అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం స్థానిక విలేకరులతో సమావేశం నిర్వహించారు. నంద్యాలలో మైనారిటీ కుటుంబం ఆత్మహత్య మరువక ముందే పల్నాడులో అధికార పార్టీ గుండాలు ఇబ్రహీంను దారుణంగా హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ ఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం వెంటనే కోటి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నల్లచెరువు : మండల పరిధిలోని పెద్ద యల్లంపల్లికి చెందిన టిడిపి యువనాయకుడు వీరశేఖర్ నాయుడు శుక్ర వారం రాత్రి గుండె పోటుతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కదిరి మాజీఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ శనివారం వీరశేఖర్‌నాయుడు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

ఆలయాల అభివృద్ధికి విరాళం

గోరంట్ల : మండలంలోని నర్సంపల్లి పంచాయతీ బూడిది గడ్డిపల్లికి చెందిన ఎన్ఆర్ఐ శేషాద్రి రెడ్డి తన తల్లి ఓబులమ్మ చేతుల మీదుగా ఆలయాల అభివృద్ధికి విరాళం అందజేశారు. పట్టణంలోని అయ్యప్ప స్వామి మండల పూజకు రూ. 25వేలు, అలాగే గౌని వారి పల్లి చెన్నకేశవ స్వామి దేవాలయం అభివృద్ధికి మరో రూ. 25వేలు విరాళం అందజేశారు. మండలంలో ఆలయాల అభివృద్ధి కోసం ఎన్ఆర్ఐ శేషాద్రి రెడ్డి విరాళాలు అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

'స్పందన' నిర్వహణ స్థలం మార్పు

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

జిల్లా కలెక్టరేట్ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమం ఈ సోమవారం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయం నుంచి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కలెక్టరు కార్యాలయ భవనంలో మరమ్మతుల కారణంగా ఈ సోమవారం ఆర్డీవో కార్యాలయంలో కలెక్టర్ అర్జీలు స్వీకరిస్తారన్నారు. ఈ విషయం జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చే అర్జీదారులు, ప్రజలు గమనించాలని కోరారు.

46 వాహనాలు వేలం

హిందూపురం : వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను పట్టణంలోని సెబ్ స్టేషన్‌లో సిఐ లక్ష్మిదుర్గయ్య ఆధ్వర్యంలో శనివారం వేలంపాట నిర్వహించారు. 53 వాహనాలను వేలం వేయగా 46 వాహనాలను వేలం పాట దారులు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు వేలం పాటలో పాట దారులు దక్కించుకున్న వాహనాలకు ఆర్‌టిఎ అధికారులు రూ.5,27,500 నిర్ణయించారన్నారు. అయితే వేలం పాటలో రూ.6,10,900 ధర పలికిందన్నారు. దీనికి జిఎస్‌టి రూ.1,09, 962 కలిపి మొత్తం రూ.7,20,862లు వచ్చిందన్నారు. ఈ వేలం పాటలో సెబ్ ఎస్ఐలు శంకర్, పోతలయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఫైనల్‌కు చేరిన అండర్ -18 కదిరి బాలికల జట్టు

కదిరి టౌన్ : ఆర్డీటీ, జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనంత ప్రీమియర్ లీగ్ అండర్ - 18 పోటీలలో కదిరి జట్టు ఫైనల్‌కు చేరింది. తన చివరి లీగ్ మ్యాచ్‌లో అనంతపురం ఎస్ఎస్‌బిఎన్ జట్టును 108 పరుగుల తేడాతో ఓడించిన కదిరి బాలికల జట్టు తమ గ్రూప్ లో మొదటి స్థానంతో ఫైనల్స్ కు చేరినట్లు కోచ్ నజీర్ తెలిపారు. ఈ పోటీలను కదిరి మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కొమ్ము గంగాదేవి, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పిచ్చలి శంకర్ ప్రారంభించారు. అనంతరం మైదానంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కొమ్ము సురేష్, సాధన స్కూల్ ప్రిన్సిపల్ సాదిక్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

అవినీతి ప్రభుత్వాన్ని తరిమికొడదాం

అమరాపురం : రాష్ట్రాన్ని పాలిస్తున్న అవినీతి ప్రభుత్వాన్ని తరిమికొడదామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని మద్దనకుంట గ్రామంలో శనివారం నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నరసింహా మూర్తి, అమరాపురం మండల అధ్యక్షుడు గణేష్,పట్టణ అధ్యక్షులు, మాజీ కన్వీనర్ శివరుద్రప్ప మనోహర్, రాష్ట్ర వాల్మీకి సంఘం కార్యదర్శి మంజునాథ్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తచెరువు : రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచనా పాలనకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు చమర గీతం పాడాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కోరారు. శనివారం మండల పరిధిలోని కేశపురం గ్రామంలో శనివారం నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో మాజీ మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటికి తిరిగి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ రామకృష్ణ. టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యమని టీడీపీ నాయకులు విమర్శించారు. పట్టణంలోని 23, 21, 30వ వార్డులలో ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఫణికుమార్, రవిచంద్ర, పురుషోత్తంగౌడ్, రాంపురంశీన, గంగారపు రవి, పరిశేసుదాకర్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

అగళి : మండలంలోని హళ్ళికెర గ్రామ పంచాయతీ లో చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానిని అనే కార్యక్రమంలో నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి ఈరన్న పాల్గొన్నారు. ఈసందర్భంగా స్థానిక నాయకులతో కలసి నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాండురంగప్ప, శివలింగప్ప, కంబన్న, నాగోజి, గోవిందప్ప, అలీఖాన్, ఉమేష్ పాల్గొన్నారు.







అమరాపురం, కొత్తచెరువు, అగళి మండలాల్లో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

గ్రామీణ యువతను ప్రోత్సహించేందుకే క్రీడా పోటీలు

ప్రజాశక్తి బుక్కపట్నం

గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రోత్సహించేందుకే జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సామకోటి ఆదినారాయణ తెలిపారు శనివారం మండల కేంద్రంలోని బాలురపాఠశాల ఆవరణంలో కబడ్డీ క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నటరాజ్, పుంగనూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేష్, మధుసూదన్, పిఇటిలు నాగరాజు, వెంకటేష్, రామకృష్ణ, టిడిపి నాయకులు సామకోటి ఈశ్వరయ్య, బేకరీ నాయుడు, గొర్లకృష్ణ తదితరులు పాల్గొన్నారు..



సమావేశంలో మాట్లాడుతున్న సామకోటి ఆదినారాయణ

రైల్వేస్టేషన్లో ఎస్కలేటర్ ఏర్పాటుచేయాలి

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ధర్మవరం రైల్వే స్టేషన్లో వృద్ధులు, వికలాంగులు, చిన్నారుల సౌకర్యార్థం లిఫ్టు, ఎస్కలేటర్లు ఏర్పాటు చేయాలని సిపిఐ నాయకులు కోరారు. ఈ మేరకు వారు శనివారం రైల్వే ఎస్ఎం జిల్లా నరసింహనాయుడును కలసి సమస్యను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధు, రవి, వై.రమణ, రాజా తదితరులు పాల్గొన్నారు.